విశాలాంధ్ర విశాఖపట్నం

పేజి నెం. 5

ఆదివారం 24, నవంబర్, 2024

గండిగుండంలో నేడు వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఆనందపురం : ఉత్తరాంధ్ర సామాజికగ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆనందపురం మండలం లోని గండిగుండం గ్రామంలో లిఖిత ప్రాథమిక చికిత్స కేంద్రం వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకుడు లోగిశ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి సూచనల మేరకు డాక్టర్ క్రాంతి కుమార్ పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరం జరుగుతుందన్నారు. అన్ని రకాల వ్యాధు లకు పరీక్షలు జరిపి ఉచితంగా మం దులు ఇవ్వ బడు తుందని కావున ప్రజ లందరూ సద్వి నియోగం చేసు కోవాలని లోగిశ గణేష్ తన ప్రక టనలో కోరారు.

పొడుగుపాలెంలో షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు అగ్నికి ఆహుతి

ఘటనా స్థలానికి చేరుకున్న రెవెన్యూ అధికారులు

3 లక్షల నగదు, 3 తులాల బంగారం అగ్గిలో ఆహుతయింది

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం పంచాయతీ పరిధిలో పొడుగుపాలెం గ్రామంలో శనివారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో పురిల్లు దగ్ధం కాగా అందులో ఉన్న సుమారు 3 లక్షలు నగదు, 3 తులాల బంగారపు వస్తువులు తిండి గింజలు సర్వం కాళీ బూడిద అయ్యాయని తెలిపారు. పొడుగు పాలెం గ్రామానికి చెందిన బంటుపల్లి రమణ పూరిపాకలో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి పూరిపాక కాలి బూడిదయింది అందులో మూడు లక్షల రూపాయలు ఇంటిలో ఉన్నట్లు బాధితులు తెలిపారు డబ్బులతో పాటు మూడు తులాల బంగారపు తిండి గింజలు కాలిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అందిన సమాచారం మేరకు చిట్టివలస అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. మండల తాసిల్దార్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాలు మేరకు వీఆర్వో అప్పారావు ఘటన స్థలానికి చేరుకొని ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తామన్నారు. అగ్నికి సర్వం కాలిపోయిన కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని నాయకులు కోరుతున్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం : డాక్టర్ ప్రియాంక

విశాలాంధ్ర - విశాఖ కలక్టరేట్ : శనివారం అక్కయ్యపాలెం పెన్ స్కూల్ లో విద్యార్థులు, తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రియాంక ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వాతా వరణ మార్పుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు వాటి నివారణ, పోషక ఆహారం యొక్క అవశ్యకత, జంక్ ఫుడ్ అనర్థాలు, మొబైల్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కాన్సర్ కారక ఆహారాలు మరియు పిల్లల్లో స్థూల కాయం గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించారు. అంగన్వాడి లో ఉంచితంగా పొందగలిగే వ్యాక్సిన్ ల వివరాలను తెలియజేసారు. పిల్లల వ్యక్తిత్వ మరియు మానసిక వికాసానికి దోహదపడేలా ఇంటిలోనే చేసుకోనగలిగే చిన్న చిన్న కార్యకలాపాలను గురించి చెప్పారు. తల్లిదండ్రులకున్న సందే హాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సు వలన తమ పిల్లల ఆరో గ్యాన్ని రక్షించుకోవడానికి చాలా ఉపయోగ పడు తుందని అన్నారు. పెన్ స్కూల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

క్రీడలలో మెరిసిన మాలతాంబ విద్యానికేతన్ విద్యార్థులు

విశాలాంధ్ర - పీఎంపాలెం : నేటి విద్యార్థులు విద్యతో పాటు, క్రీడలు వంటి వాటిలో తమ నైపుణ్యత చాటి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని జిల్లా బాస్కెట్ బాల్ అధ్యక్షులు, ఎన్.ఐ.ఎఫ్.ఎస్ విద్యాసంస్థల సి.ఈ.ఓ. సునీల్ మహంతి అన్నారు. జీవీఎంసీ 6వ వార్డు పరిధి కార్ షెడ్, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం చేరువలో గల మాలతాంబ విద్యానికేతన్ లో శనివారం రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రతిభా పురస్కారాలు, మెడల్స్‌ను అందుకున్న విద్యార్థిని విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సునీల్ మహంతి మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత మైన విద్యతోపాటు క్రీడలు,ఫైన్ ఆర్ట్సలలో కూడా తర్ఫీదు ఇచ్చి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన విశాఖ బాలోత్సవం లో120 పాఠశాలలో 8,000 మంది విద్యార్థులు (కథారచన, సైన్స్ ఎగ్జిబిషన్, చెత్తతో సంపద సృష్టి, మెమొరీ, క్విజ్, జానపద కళలు, నృత్యాలు, ఏకపాత్రాభినయం, పద్యాలు వాటి భావాలు, లఘు నాటికలు, వార్తలు రచనలు, మట్టితో బొమ్మలు, నిప్పు లేకుండా వంటలు, డ్రాయింగ్) పోటీలలో పాల్గొనగా మాలతాంబ విద్యార్థులు 32 అంశాలలో 28 బహుమతులు పొందారని తెలియజేశారు. గతవారం జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడలలో 30 మంది మాలతాంబ విద్యానికేతన్ విద్యార్థులకు 6 రాష్ట్రస్థాయి 24 జిల్లాస్థాయి ఉత్తమ అవార్డులు అందుకున్నారని. జనవిజ్ఞాన వేదిక.. చెకుముకి టాలెంట్ టెస్ట్ లో తమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపికలు సాధించారని, వక్తృత్వ పోటీలో మూఢ నమ్మకాలు ఆధునిక విజ్ఞానం అనే అంశంపై జిల్లా ప్రథమ స్థానం, మాస్టర్ ఆర్ట్స్ లో ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ డాక్టర్ జి.పి.ఆర్. కృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ ఏ.ఆదిమూర్తి, వైస్-ప్రిన్సిపాల్ బి శ్రీదేవి, ఫిజికల్ డైరెక్టర్ బి హరీష్, పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మన ఆధ్వర్యంలో బీజేపీ సంబరాలు

విశాలాంధ్ర - పెందుర్తి : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో సీనియర్ నాయకుడు, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు చినముషిడి వాడలో శనివారం భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ముమ్మన కార్యాలయంలో కేకు కత్తిరించి ఒకరికి ఒకరు తినిపించుకుని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. అక్కడి నుండి చినముషిడివాడ జంక్షన్ వరకు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుకుంటూ, ర్యాలీగా వెళ్లి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముమ్మన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే ఈ గెలుపుకు కారణాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ కోన మంగయ్య నాయుడు, మండల అధ్యక్షులు చిట్టిబోయిన శంకరరావు, రూరల్ అధ్యక్షులు జగన్ మోహన్, సత్యనారాయణ, గురునాథ్, చిక్కాల సతీష్, కంచిబోయిన వెంకట సంతోష్, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

అంగన్వాడీ కేంద్రానికి టైల్స్ వితరణ

విశాలాంధ్ర - సాగర్‌నగర్ : జీఎంసీ ఎనిమిదవవార్డ్ పరిధిలో ముసలయ్య పాలెం లో అంగన్వాడి కేంద్రంలోగచ్చులు శిధిలా వస్తే చేరడంతో జనసేన పార్టీ వార్డు అధ్యక్షుడు శేఖర్ శ్రీనివాసరావు తన సొంత నిధులతో టైల్స్‌ను వేయించారు అనంతరం శేఖర్ శ్రీనివాస రావు మాట్లాడుతూపిల్లలు రాబోయే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాటి చెట్టు గణేష్. చంద్ర సత్యనారాయణ.సుంకరి రమేష్. గుండు బోయిన నాయుడు. సుంకర హరిబాబు. శివ.చీరవు వేణు. బాలి వెంకట్రావు. చాట్ల బంగారు రెడ్డి.గ్రామస్తులు పాల్గొన్నారు.

పరాక్ విద్యా సర్వేను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి డైట్లోడిసెంబర్ 4 జరగబోయే ఫరక్ విద్యా సర్వేను విజయవంతం చేయవలసిన బాధ్యత చాత్రోపాధ్యాయుల పైన ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్ ప్రేమ్ కుమార్ అన్నారు ఫరక్ అచీవ్మెంట్ సర్వే సందర్భంగా క్షేత్ర పరిశీలకులుగా ఎంపిక చేసిన ఛాత్రోపాధ్యాయులకు జిల్లా విద్యాశిక్షణ సంస్థలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శిక్షణ కార్యక్రమంలో ప్రతి అంశంపై అవగాహన ఏర్పరచుకొని తద్వారా సర్వేను ప్రామాణికంగా నిర్వహించాలని కోరారు డైట్ ప్రిన్సిపాల్ జాయింట్ డైరెక్టర్ ఎం జ్యోతి కుమారి మాట్లాడుతూ సర్వే కోసం ఎంపిక చేసిన పాఠశాల ను సందర్శించి నప్పుడు ఉపాధ్యాయులతోనూ విద్యార్థులతోనూ స్నేహపూర్వకంగా మెలుగుతూ సర్వే అంశాలను వారికి అర్థమైనట్లుగా వివరించి సరైన సమాచారంతో సర్వే పూర్తి చేయాలని సర్వే కి వినియోగించిన పత్రాలు అన్నీ కూడా మరల గోపిక పాటిస్తూ నిర్వహించాలని తెలిపారు. 120 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు శిక్షణ పొందిన ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లుగా అధ్యాపకుడు గొట్టేటి రవి, భీమునిపట్నం మండల ఉపాధ్యాయుడు సన్యాసినాయుడు వ్యవహరించి సర్వే నిర్వహణ తీరును వివరించారు. కార్యక్రమంలో జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి ఎం.వి. కృష్ణకుమార్, డైట్ అధ్యాపకులు జిజిఎస్.నాగేశ్వరరావు సిపి సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా ఓక్రిడ్జ్ 16వ వార్షిక క్రీడా పురస్కార దినోత్సవం

విశాలాంధ్ర - భీమిలి : ఒక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విశాఖపట్నం 16వ వార్షిక క్రీడా పురస్కార దినోత్సవ ముగింపు కార్యక్రమాన్ని అత్యంత ఆహ్లాదకరంగా, శోభాయమానంగా జరుపుకుంది. ఈ సందర్భంగా విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించే ఆకర్షణీయమైన కాన్వాస్ పెయింటింగ్‌లతో ప్రత్యేక దృష్టి ఆకర్షించిన విజువల్ ఆర్ట్ ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. ఈ వేడుక విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులను కలిపే ఉత్సాహభరితమైన క్రీడా ప్రదర్శనలు, తెల్లవారుజామున టెక్వాండో శిక్షణ, డ్రిల్ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో నిండినదిగా సాగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ శ్రీమతి షైల భమిడిపాటి శుభారంభం చేసి, క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో ఉపకరిస్తాయని వివరించారు. "రెసిలియన్స్" అనే ఈ సంవత్సరానికీ సంబంధించిన థీమ్‌ను ప్రతిబింబిస్తూ ఆమె ప్రసంగంలో, ప్రపంచ ప్రసిద్ధ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు మైకేల్ జోర్డాన్ గురించి ప్రస్తావించారు. క్రీడలు మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమించడంలో, వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. "క్రీడా ప్రాంగణం సమాన అవకాశాల ప్రదేశం, వైఫల్యాలను ఎదుర్కోవద్దు, కానీ వాటి నుండి నేర్చుకుని ముందుకు సాగండి" అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ఈస్టర్న్ నేవల్ కమాండ్‌లోని ఎలక్ట్రికల్ ట్రయల్స్ అండ్ మోడిఫికేషన్ యూనిట్ అధికారి కెప్టెన్ దివాకర్ శంకర్ హాజరై ప్రసంగించారు.

విద్యార్థుల క్రీడాస్ఫూర్తిని, అంకితభావాన్ని, జట్టు సమన్వయాన్ని ప్రశంసిస్తూ, క్రీడల్లోనూ మరియు ఇతర రంగాల్లోనూ విజయాలు సాధించమని ప్రేరణ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి పాఠశాలలో అందుబాటులో ఉన్న విశేషమైన క్రీడా సదుపాయాలను కొనియాడారు. క్రీడా ఉత్సవాలు ఒక వారం ముందుగానే వివిధ వయసు గ్రూపులకు అనుగుణంగా పోటీలతో ప్రారంభమయ్యాయి. ఆరంభ కార్యక్రమం ఇట్ సెల్ఫ్ అద్భుతంగా సాగింది, ఒక గ్రాండ్ మార్చ్ పాస్ట్‌తో పాటు క్రీడల్లో విద్యార్థుల చురుకుదనాన్ని, బలాన్ని, దృష్టి కేంద్రీకరణను ప్రతిబింబించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు.ముగింపు కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రతిభను ప్రతిబింబించే నృత్యాలు, సంగీతం, కళాత్మక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలు విద్యార్థుల కృషి, పట్టుదలను స్పష్టంగా చూపించాయి. చివర్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన హౌస్‌కు రోలింగ్ ట్రోఫీ అందజేశారు."మా విద్యార్థులు చూపించిన క్రమశిక్షణ, పట్టుదల పట్ల మేము ఎంతో గర్విస్తున్నాము" అని ప్రిన్సిపాల్ శ్రీమతి షైల భమిడిపాటి అన్నారు. విజేతల ప్రతిభను, సమర్పణను గుర్తిస్తూ మెడల్స్ మరియు పురస్కారాలను పంపిణీ చేయడం ద్వారా ఈ కార్యక్రమం ముగిసింది.

సత్యసాయి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర - పెందుర్తి : భగవాన్ శ్రీ సత్య సాయిబాబా జన్మదిన వేడుకలు పెందుర్తి నియోజక వర్గం జీవీఎంసీ 97 వార్డు సుజాతనగర్, ఆనంద సాయి మందిరంలో శనివారం వైభవంగా నిర్వ హించారు. భగవాన్ శ్రీ సత్య సాయి భక్తి బృందావనం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, 97వ వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు, 94 వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాస రావు, 97 వార్డు జనసేన అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్, టీడీపీ వార్డు అధ్యక్షుడు దాట్ల మధు, పిన్నింటి పార్వతి, డిబిఎల్ నాయుడు, జగన్మో హన్, అర్జున్ చౌదరి, ఆనంద సాయి ట్రస్ట్ సభ్యులు మహాకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే రమేష్ బాబు ఆయన సమాజానికి అందించిన సేవలను, ఆధ్యాత్మిక బోధనలను వివరించారు.

ఏంపీ సీఏం రమేష్‌కు వినతిపత్రం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో అనకాపల్లి పార్లిమెంట్ సభ్యుడు సిఏం రమేష్‌ను జీవీఎంసీ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ కలసి పలు విష యాలపై వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో విశాఖ డెయిరీలో అవినీతి అక్రమాలు మీద పార్లి మెంట్‌లో చర్చించాలని, పాడి రైతుల పాల సేకరణ ధర తగ్గింపు విషయం పైన డెయిరీ ఉద్యోగుల సమస్యల పై పరిష్కారానికి చొరవ చూపాలని, ఇప్పటికే అసెంబ్లీ లో సభా సంఘం విచారణ నిర్ణయం తీసుకున్న అంశం తెలియజేసిన పీతల మూర్తి యాదవ్, నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు ద్వారా విచారణ, సిబిఐ, ఈడి, ఇన్కమ్ టాక్స్ సంస్థల ద్వారా విచారణ కోరాలని ఆ వినతి పత్రంలో ఉన్నాయి. అందుకు ఏం.పీ సాను కూలంగా స్పందించి పార్లిమెంట్‌లో విశాఖ డైయిరీ అంశాన్ని చర్చిస్తానని హామీ ఇచ్చారు.

సింహాద్రి నాధుని దర్శించుకున్న ఉన్నతాధికారులు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ వరాహా లక్ష్మీనరసింహస్వామి వారిని గుజరాత్ హై కోర్టు జడ్జి జస్టిస్ మానవేంద్ర నాథ్ రాయ్, విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఐపీఎస్, ఆశిష్ గుప్తా, డిప్యూటీ సెక్రటరీ, మహాత్మ గాంధీ నేషనల్ రూరల్ గ్యారంటీ స్కిమ్ న్యూఢిల్లీ షణ్ముఖ్ కుమార్, ఐ.ఎఫ్.ఎస్, అర్బన్ డెవలప్మెంట్ డైరెక్టర్, కిరణ్ పాడి కుమార్ పీ.ఓ న్యూ ఢిల్లీ, ఆర్ పూర్ణిమాదేవి పి.డి డి.డబ్ల్యూ ఏం. ఏ దర్శించు కున్నారు. వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు ఏ.ఈ.ఓ ఆనంద్ కుమార్, ప్రోటోకాల్ ఏఈఓ వి.రాంబాబు, రెవెన్యూ ప్రోటోకాల్ వి. ఆర్. ఓ మణికంఠ, పి.ఆర్.ఓ నాయుడు ఘన స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభం ఆలింగనము చేసుకుని తదుపరి స్వామి వారి దర్శనము, వేద పండితులచే ఆశీర్వచనం చేయించారు. ప్రోటోకాల్ ఏఈఓ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జగ్గు సెంటర్ కూడలి ఆధునికీకరణ పనులు పూర్తి

విశాలాంధ్ర - గాజువాక : గాజువాక నియోజక వర్గం లోని 72 వ వార్డు పరిధి జ గ్గూ సెంటర్ కూడలి ఆధునికీకరణ పనులు పూర్తి కావచ్చాయని వార్డు కార్పొరేటర్ ఏ.జె స్టాలిన్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.66 లక్షలతో ఆధునికీకరణ పనులు పూర్తి చేశామని అన్నారు. గాజువాక నియోజక వర్గ పరిధి లోని ప్రధాన కూడళ్లలో జ గ్గు సెంటర్ కూడలి ఒకటని అన్నారు. నాలుగు రోడ్ల కూడలి ఐన ఈ సెంటర్ ను పూర్తి స్థాయి లో అభివృద్ధి పరిచామని అన్నారు. రోడ్లు వెడల్పు తో పాటు డ్రైనేజీ పనులకు శ్రీకారం చు ట్టా మని అన్నారు. ఇరుకుగా ఉండే ఈ కూడలిని అభివృద్ధి చేశామని అన్నారు. శనివారం కార్పొరేటర్ స్టాలిన్ సిపిఐ ప్రతినిధివర్గం తో కూడలి ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ, నాయకులు జి.ఆనంద్, అప్పా రీ విష్ణు మూర్తి, కెంగువ అచ్యుతరావు ఉన్నారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి నుండి విశాఖ తీరప్రాంత మత్స్యకారులు ఎదుర్కొ ంటున్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. విశాఖ జిల్లా మత్స్యకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భీమిలి జోనల్ కార్యాలయం వద్ద గత పది రోజులుగా చేస్తున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు సందర్భంగా గంటా శ్రీనివాసరావు మత్స్యకారుల పెద్దలతో శనివారం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులు సూచించిన సాధారణమైన పలు సమస్యలపై సానుకూలంగా స్పందించి దీక్షలు విరమింప చేయాలని మీ సమస్యలను నేను పరిష్కరిస్తానని పూర్తిస్తాయి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు, మత్స్యకారుల నాయకుడు గంటా నూకరాజు మాట్లాడుతూ గౌరవ శాసనసభ్యులు గంటా శ్రీనివాస రావుతో మా సంఘ సభ్యులు, మత్స్యకార పెద్దలు చర్చలు జరిపామని అన్నారు. మత్స్యకారుల మనోభావాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. గంటా సార్ ఇచ్చిన హామీ మేరకు ఈరోజు నుండి దీక్షలు విరమింప చేస్తు న్నామని గంటా నూకరాజు తెలియజేసారు. ఈ పదిరోజులు మా నిరసనకు సహకరించిన మత్స్య కారుల గ్రామ పెద్దలకు, సంఘసభ్యులకు, వివిధ రకాల యూనియన్ నాయకులకు, సంస్థలకు, అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా యువత, మహిళలకు ప్రతీ ఒక్కరికీ పేరుపేరున నా హృదయ పూర్వక ధన్యవాదములు అని అన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో జరిపిన చర్చల్లో మత్స్యకారుల పెద్దలు వాసుపల్లి గరగయ్య, వాసుపల్లి కొండబాబు, కారి చిన్నారావు, వాసువల్లి దాసు, వాసువల్లి అప్పన్న, వాసువల్లి చిట్టిబాబు, సంఘ సభ్యులు దూడ నూకరాజు, పైడిపల్లి నర్సింగరావు, అల్లిపిల్లి అశోక్, గంటా ఎల్లాజీరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెడ్ డే సెలెబ్రేషన్స్

విశాలాంధ్ర - పెదగంట్యాద : ఈ రోజు చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ స్కూల్లో 3,4తరగతుల చిన్నారులు లిరెడ్ డే సెలెబ్రేషన్స్‌లి (ఎరుపు రంగు దినోత్సవం) ఘనంగా నిర్వ హిం చారు. కార్యక్రమానికి ముందుగా పాఠశాల డైరెక్టర్ పాలవలస. భాస్కరరావు మాట్లాడుతూ జీవితంలో ఎరుపు రంగు ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్యం, శక్తి, యుద్ధం, ధైర్యం, కోపం, ప్రేమలకు ఎరుపు రంగు సిహ్నామని విద్యార్థులకు తెలియజేశారు. శరీరం లో రక్తం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులు ధరించి, ఎర్రని పండ్లు, పువ్వులు, వివిధ రకాలైన ఆకృతులను తయారు చేసి వాటి యొక్క విశిష్టతను వివరించారు. ఆపిల్, దానిమ్మ, స్ట్రాబెర్రీ, చెర్రీ మొదలగు పండ్ల ఆకృతులు, టమాట, బీట్ రూట్, రెడ్ చిల్లీ వంటి కూరగాయలు ఆకృతులతో పాటు పోస్ట్ బాక్స్, రోడ్డు రెడ్ సిగ్నల్, గ్యాస్ సిలిండర్ వంటి ఆకృతులను కూడా తయారు చేసి వాటికోసం వివరించారు. ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయినిలు శిరీష, ప్రణీత, సునీత ల ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామవరంలో ఘనంగా శ్రీ కాళీ కృష్ణ ఏకాహం

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో రామవరం గ్రామంలో శ్రీ కాళీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం విజయవాడ శ్రీ కాళీ కృష్ణ ఆశ్రమం గురు శ్రీను స్వామి ఆధ్వర్యంలో 24 గంటల శ్రీ కాళీ కృష్ణ ఏకోహెూ భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ పచ్చి పులుసు రమణమ్మ దివ్య ఆశీస్సులతో 1600 మందికి అన్న దాన నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి శ్రీ కాలే కృష్ణ భక్తి బృందం పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు అలాగే శ్రీ సీతారామాంజనేయ కోలాటం, సాయంత్రం 7 గంటలకు వైభవంగా దీపారాధన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పచ్చిపులుసు రమణ కుటుంబ సభ్యులు, రామవరం శ్రీ కాళీ కృష్ణ భక్తి బృందం భక్తులు పాల్గొన్నారు.

కూటమి మోసాలను ప్రజల్లో ఎండగట్టాలి

మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నం రెడ్డి అదీప్ రాజ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాంపురం కార్యాలయంలో సబ్బవరం, పర వాడ మండలాల వై.సి.పి ముఖ్య నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులతో శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వై.ఎస్. ఆర్.సి.పి కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీలు గురించి చర్చించి నేతల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామాల్లో వై.సి.పి అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేజిక్కించుకున్నాక, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. ఈ అంశాలను గ్రామ స్థాయిలో ప్రజలు దృష్టికి తీసుకు వెళ్లి, పార్టీ వేదికలపై కూటమి మోసాలను ఎండగట్టాలని నాయకులుకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ సభ్యులు పి.ఎస్ రాజు, పరవాడ మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, బూస అప్పల రాజు, మాజీ జడ్పీటీసీ కొటాన రాము, సబ్బవరం మండల పార్టీ అధ్యక్షులు కర్రిబాబు, అంతకాపల్లి సర్పంచ్ సబ్బవరపు నారాయణ మూర్తి, పెందుర్తి వైస్ ఎంపీపీ చిరికి దేముడు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినులు మంచి, చెడుల విచక్షణ కలిగి ఉండాలి

విశాలాంధ్ర - తగరపువలస : స్థానిక ఒకటవ వార్డు, జివియంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట విద్యార్థులకు సచివాలయ మహిళా పోలీస్ ఏ. లలితాదేవి "గుడ్ టచ్ - బాడ్ టచ్" గురించి వివ రించారు. ప్రధానో పాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలకు ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు ఉంటే ఇంట్లో తల్లితో గాని, పెద్ద వాళ్లతో గాని, పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులతో గాని ప్రధానో పాధ్యాయులతో గాని తమ సమస్యను విన్నవించుకోవాలని తెలియజేశారు. తప్పుగా ప్రవర్తించింది ఎవరైనా సరే కుటుం బీకులైనా సరే బయట వాళ్లయినా సరే ఎవరైనా సరే క్షణం ఆలోచించకుండా వెంటనే తమ వాళ్లకి తెలియజేయాలని సూచించారు. రోజుకి రెండు పూటలా బ్రష్, స్నానం చేయాలని తెలియజేశారు. ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. పాఠశాలకు కావలసిన అన్ని సదు పాయాలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడిని, పాఠశాల సిబ్బందిని అభినందించారు. అపరిచితులతో మాట్లాడ వద్దని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ షర్మిల ఉపాధ్యాయులు బుగత మల్లిక, ఈగల సంజీవి పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి విద్యా విహార గుడిలోవ 36వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం : శ్రీ సరస్వతి విద్యా విహార్ గుడిలోవాలు 36వ వార్షికోత్సవ సంబరాలు ప్రద ర్శించారు. కార్యక్రమానికి విజ్ఞాన విహార చైర్మన్. పి.వి నారాయణరావు, ఆనంద పురం సర్కిల్ ఇన్స్పెక్టర్. సి. హెచ్.వాసు నాయుడు, ఫైర్ ఆఫీసర్ చిట్టి వలస జి.వి శ్రీనివాసరాజులు విచ్చేసి శారీరిక ప్రదర్శనను వీక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ శారీరక ప్రదర్శనలను అందరినీ ఆకట్టుకున్నాయి. విజ్ఞాన విహార చైర్మన్ పివి నారాయణ రావు ప్రదర్శనను తిలకించి ఉద్దేశించి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. వారు తన సందేశ మును ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో గృహంలోని తల్లిదండ్రులు విద్యార్థులకు వాతావరణం కనిపించడం వాతావరణ కల్పించ వదాలని చెప్పారు. విద్యతోపాటు విద్యా ర్థులలో సర్వాంగీన వికాసం జరగాలని అందుకు అనేక ఉదాహరణలు ఇస్తూ పిల్లలలో మనో ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా విద్యార్థులను విజ్ఞాన విహార సంస్థలలో తీర్చి దిద్దడం జరుగుతున్నది లాండ్ ఆర్డర్ ను విపులంగా అందరికీ అర్థమయ్యే విధంగా, నైతిక ఆధ్యాత్మిక విలువలు గూర్చి చెప్పే సంస్థ విజ్ఞాన విహార సంస్థ అని చెప్పడం జరిగింది. శారీరక ప్రదర్శన అతిధి వందన, పతాకారోహణ తో పాటు మొత్తం 40 ప్రదర్శనలు ప్రదర్శించారు.

డైట్‌లో జాతీయ బాల రంగోత్సవం జిల్లా స్థాయి పోటీలు

విశాలాంధ్ర - భీమిలి : విశాఖపట్నం ఉమ్మడి జిల్లా స్థాయి జాతీయ బాల రంగోత్సవ నృత్య పోటీలు డైట్ లో నవంబర్ 26న జరుగుతాయని సంస్థ ప్రిన్సిపాల్ ఎం. జ్యోతి కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ జట్టుకు వాద్య కళాకారులతో కలిపి 16 మందికి మించకుండా తప్పెటగుళ్ళు, కర్ర సాము, చెంచుల వేట, ధింసా, జాలరి, మరియు బంజారా కళారూపాలలో పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొవాలని ఆమె తెలిపారు. నవంబర్ 26న డైట్ లో జరిగే పోటీలలో గెలుపొందిన వారు 29వ తేదీన రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనవలసి ఉంటుంది. కావున ఉమ్మడి జిల్లా నందలి పాఠశాలల ప్రధానో పాధ్యాయులు 8, 9, 10 తరగతులు మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులను పోటీలకు సిద్ధపరచి ఒక ఉపాధ్యాయునితో విద్యార్థులను పంపించగలరు అని తెలిపారు. మరింత సమాచారం కోసం వైస్- ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ ను 9052423757 సంప్రదించవచ్చని తెలిపారు.

డిజిటల్ హెల్త్, ఏఐపై సామ్‌సంగ్ ఆర్అండ్‌డి ఐఐటీ బాంబే ఎంఓయూ

విశాలాంధ్ర - విశాఖపట్నం : సామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇన్స్టిట్యూట్, నోయిడా (ఎస్ఆర్ఐ- నోయిడా), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే (ఐఐటీ బాంబే)తో అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా పరిశ్రమ-విద్యాపరమైన సహకారం కోసం తన నిబద్ధతను బలోపేతం చేసింది. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం ఎస్ఆర్ఐ-నోయిడా, ఐఐటీ బాంబే కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ ఆరోగ్యం, మరియు ఇతర క్లిష్టమైన రంగాలలో పురోగతిని అన్వేషిస్తాయి. ఐదేళ్ల భాగస్వామ్యం ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులను సులభతరం చేస్తుంది. ఐఐటీ బాంబే విద్యార్థులు, అధ్యాపకులకు సామ్‌సంగ్ ఇంజనీర్‌లతో కలిసి పని చేసే అవకాశాన్ని అందిస్తుంది.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - సాగర్‌నగర్ : జన్ జాతి గౌరవ్ దివస్ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ, టీసీర్ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారంతో నవంబర్ 23 నుంచి 26 వరకు రుషికొండలోని గాయత్రి పీజీ మరియు డిగ్రీ కళాశాలలో నాలుగు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో 8 ఐటీడీఏలకు చెందిన 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా జీసీసి వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు, టిసిఆర్ అండ్ టిఎమ్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం మరియు విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ల కృషిని ప్రశంసించారు. ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనడం వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆర్చరీ, జావెలిన్ త్రో, వాలీబాల్ క్రీడలను టీసీఆర్ అండ్ టీఎం నిర్వాయిస్తుంది. టీసీఆర్ అండ్ టీఎం ఆవరణలో గిరిజన సంత ను ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి కల్పనా కుమారి ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ఐటీడీఏలకు చెందిన గిరిజన రైతులు/చేతివృత్తుల వారు ఏర్పాటు చేసిన 10 స్టాళ్లను ఏర్పాటు చేశారు. 2024 నవంబర్ 23 నుంచి 26 వరకు గిరిజన సంత జరగనుంది. బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంపై విశాఖ టీసీఆర్ అండ్ టీఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రాణి మంద సంతృప్తి వ్యక్తం చేశారు.

స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తున్నట్లు ప్రకటించాలి

అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తున్నట్లు ప్రకటించాలని శనివారం పౌరగ్రంథాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈ నెల 29 తేదిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటన సందర్భంగా స్టీల్ ప్లాంట్‌పై స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. 1966లో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సాధన కోసం జరిగిన పోరాటంలో విద్యార్థి, రైతు కార్మికులు, మేథావులు చురుకైన పాత్ర పోషించారన్నారు. ఈ పోరాటంలో 32 మంది ప్రాణత్యాగం చేశారని, 67 మంది శాసన సభ్యులు, ఏడుగురు పార్లమెంట్ సభ్యులు తమ సభ్యత్వాలకు రాజీనామా చేశారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి 20 వేల ఎకరాల భూమిని 64 గ్రామాల రైతులు త్యాగం చేశారని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.4890 కోట్లు మాత్రమే పెట్టుబడి పెట్టిందని, కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల డెవిడెంట్ల రూపంలో రూ.60 వేల కోట్లు చెల్లించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోయినా సొంత నిధులతో 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యానికి విస్తరించిందన్నారు. ఇలాంటి ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా 1380 రోజులుగా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేథావులు, విద్యార్థులు, ప్రజానీకం మద్దతుతో నిర్వాశితులు ఐక్యంగా పోరాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, వైసీపీ జిల్లా అధ్య క్షులు గుడివాడ అమర్‌నాథ్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ నిఫ్ట్ కేంద్రంలో అడ్మిషన్లు

దరఖాస్తు కు జనవరి 6 వరకు గడువు

అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.అన్నాజీ శర్మ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) జూలై 2025 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను ప్రారంభించ నున్నట్లు ప్రకటించిందని ఇన్స్టిట్యూట్ క్యాంపస్ అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.అన్నాజీ శర్మ తెలియజేశారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలియజేసారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) కేంద్ర ప్రభుత్వ టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఐఐటి లు, ఐఐఎంల వంటి దేశ పార్లమెంటు చట్టం ప్రకారం ఏర్పాటు చేయబడిన ఒక ప్రధాన సంస్థ అని తెలిపారు. దీని కారణంగా నిఫ్ట్ దాని స్వంత ఐఐటిలు, ఐఐఎంల వంటి డిగ్రీలను ప్రదానం చేస్తున్నదని తెలిపారు. ఇది డిజైన్, మేనేజ్మెంట్ , టెక్నాలజీ ప్రీమియర్ ఇన్స్టిట్యూట్ గా ఉద్భవించిందన్నారు. అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో ఫ్యాషన్ వ్యాపారంలో నాయకత్వ స్థానాలను చేపట్టడానికి నిపుణులను అభివృద్ధి చేస్తుందన్నారు. నిఫ్ట్ దేశవ్యాప్తంగా 19 వృత్తివరంగా నిర్వహించబడే కేంద్రాల నెట్వర్క్ కలిగి ఉందన్నారు. అద్భుతమైన ప్లేస్మెంట్ అవకాశాలతో గ్రాడ్యుయేషన్ స్థాయి, పోస్ట్-గ్రాడ్యుయేట్ స్థాయి, డాక్టోరల్ స్థాయి ప్రోగ్రామ్ కోర్సులను అందిస్తుందన్నారు. నిఫ్ట్ హైదరాబాద్ కేంద్రంలో జూలై 2025 నుండి విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను ప్రారంభించనున్నట్లు ప్రకటించిందని అన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఫ్యాషన్ డిజైన్, టెక్స్టైల్ డిజైన్, యాక్సెసరీ డిజైన్, నిట్వేర్ డిజైన్, లెదర్ డిజైన్, ఫ్యాషన్ కమ్యూనికేషన్, ఫ్యాషన్ టెక్నాలజీ - 10o2 (ఏదైనా స్ట్రీమ్) వంటి డిజైన్ స్ట్రీమ్లు అర్హులు తెలియజేశారు. ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు అర్హులుగా పేర్కొన్నారు. షెడ్యూల్ అడ్మిషన్స్ క్యాలెండర్-2025 ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఈ నెల 20న ప్రారంభమవుతుందన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ వచ్చే జనవరి 6గా తెలిపారు. అలాగే, 5వేల రూపాయల ఆలస్య రుసుముతో జనవరి 7 నుంచి 9 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీగా తెలిపారు. అన్ని యూజీ, పీజీ ప్రోగ్రామ్‌లకు వ్రాతపూర్వక ప్రవేశ పరీక్ష 9 ఫిబ్రవరి 2025 లో జరుగుతుందన్నారు. సిట్యుయేషన్ టెస్ట్ , గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ, తుది ఫలితాల ప్రకటన (ఆన్‌లైన్),సీట్ల కేటాయింపు ఏప్రిల్ చివరి వారం, మే - జూన్ 2025 విద్యార్థులు నిఫ్ట్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో www.nift.ac.in/admission మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చునని అడ్మిషన్ 2025 క్యాలెండర్ వివరించారు. డిగ్రీ, పీజీ , డిప్లమో కోర్సులు ఉన్నాయన్నారు. బిటెక్ మాదిరిగా గార్మెంట్ తయారీ టెక్నాలజీ కోర్సు కూడా వుందని గుర్తు చేశారు. డిగ్రీ కోర్సు నాలుగేళ్లు, పీ జీ కోర్సు రెండేళ్లు వుంటుందన్నారు. పి హెచ్ డి కోర్సు కూడా వుందని గుర్తు చేశారు. ప్రపంచ దేశాల్లో 45 సంస్థల్లో ఎక్స్చేంజ్ ప్రోగ్రాం కోసం వెళతారన్నారు. 10 లక్షల వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. చేనేత, హస్త కళా వస్తువులు క్రాఫ్ట్ బజార్ వుంటుందన్నారు. ప్రపంచ దేశాల్లో పదో ర్యాక్ వున్న సంస్థ అని తెలిపారు. రిజర్వేషన్లు ప్రకారం అడ్మిషన్లు వుంటాయన్నారు. హైదరాబాద్ లో తమ సంస్థ కార్యాలయం వుందన్నారు. ఏప్రిల్, మే నెలల్లో క్యాంపస్ ప్లెస్ మెంట్స్ జరుగుతాయన్నారు. నిఫ్ట్ కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీడియా సమావేశంలో జాయింట్ డైరెక్టర్ అవినాష్ , అసిస్టెంట్ డైరెక్టర్ గణేష్ పాల్గొన్నారు.